# “మనిషి”

—సర్వజిత్

శవాల బడొంప్పింట!

ఆ పేవ్‌మెంట్ మీద దుర్వాసన కొడుతున్న ఆడ శవాన్ని బండిలో వేసారు.

గడచిన రోజల్లా ఆశవం అక్కడే వుంది ఎప్పుడు చచ్చిందో ఆమె? దిక్కు లేనిచావే చచ్చింది.

“ఈ పేటకి శనొదిలిందిరా.” ఆ దారినపోతూ ప్రక్కవాడితో అంటున్నాడు గురవయ్య శవాన్ని గురించి.

“వళ్ళళ్ళా రోగాలే! అబ్బబ్బ చూడ్డానికే అసహ్యంగావుంది,” ఎదురుగుండా కిళ్ళీకొట్టుమీద కూర్చున్న గంగులు అసహ్యించుకున్నాడు.

“ఎప్పుడు చచ్చిందిరా ఇది! కుక్కలు కూడా ముట్టుకోలేదు” బడ్డీహోటల్లోంచి సవ్యంజోకు.

కాని ఒకప్పుడు......

★ ★ ★

“పొద్దుట్నుంచీ నల్లపూసై నావ్? ఎడబోయినావ్ మావా?” అడిగింది లచ్చి గురవయ్యను చూసి అరటిపళ్ళ గెల శుభ్రంచేస్తూ.

“రైనుకెళ్ళినా ఇయ్యాల వెవడి ముఖం చూశానోగాని కింగున బోనీ కాలేత[illegible]దియ్య.” ఆరిపోయిన బీడీ వెలిగించుకుంటూ అన్నాడు గురువయ్య ముక్కు బ్రద్దలయ్యేంత వాసన వొచ్చింది వాడినోట్లోంచి.

“ఒక్కరోజంతే!”

“అంతే......” వచ్చి అరుగుమీద చతికిలబడ్డాడు.

ఆ పేటలో లచ్చివి కొట్టంటే, అందులో సరకులు నెలలతరబడి నిలవున్నా అమృతం ఆ పేటమనుష్యులకి

“ఈయేలంకేటి? బోణ్ణి సూసినావ?” అడిగింది లచ్చివి.

ఆలోచించాడు గురువయ్య అక్కడున్న పాతబొమ్మల కడ ముందు పడేసుకున్నాడు.

తైలసంస్కారం లేని జుట్టు. బాగా పెరిగ బిరుసెక్కిన గెడ్డం. మీసాలు, దానికితోడు నెలక్రితం కట్టిన బట్టలు, పైగా నల్లని శరీరచ్ఛాయ, వంటిమీద శాలువా కప్పుకున్నాడు. బహుశా అదిరైను (రైలు ప్రయాణం) లో కొట్టేసిన బాపతు.

బొమ్మలు దీర్ఘంగా చూస్తున్నాడు గురువయ్య రైనులో ఎవడి జేబూ దొరకలేదు. కనీసం ఈబ్రాకెట్టయినా వస్తే ఓరోజు మజాచెయ్యొచ్చు. ఆలోచనల్లో బుర్ర పాడయ్యిందతనికి

ఓపిల్లచేత టీ తెప్పించి కొంత లచ్చిలికిచ్చి కొంత తను తాగాడు

ముసిముసిగా నవ్వింది లచివి. ఆలోచిస్తూ ఆమెను చూసాడు.

తెల్లగా పాలిపోయిన శరీరం. చౌకబారు పేడరుద్దినముఖం మరింత తెల్లగావుంది, నిజానికి అసహ్యంగావుంది గోడకి బొట్టెట్టినట్లు ఆ కాంతి విహీనమైన లలాటంమీద కోలగాదిద్దిన తళుకుకుంకుమ. వాడి నవపోజద్వయం బ్రాసరీలో అందంగావున్నాయ్ ఎత్తుగా కొండీ చుట్టింది. సన్నగా ఒక్క పల్చటి శరీరం. లేగులాబీ రంగు చీరలో అప్సరస లా అనిపించింది గురువయ్యకి

“ఫోర్ వన్ బ్రాకెట్టు” టక్కున అనేశాడు.

“అదేవత్తాది. వుండు... దీపం ఎలిగించినత్తా” లేచివెళ్ళింది లచ్చివి ఆ వెళ్ళడంలో ఏదో అనిపించింది గురవయ్యకి రెండు నిముషాలాగేడు, మూడు బీడీలు తగలేసాడు, శరీరం వేడెక్కింది. చటుక్కున లోపలకెళ్ళాడు గురువయ్య...

అరగంట గడిచింది...

ఈలోగా గంగులు వచ్చాడు, అర్థంకాని బ్రాకెట్టు అంకెకోసం బొమ్మలు తిరగేస్తూ, సతమతమవుతూ ఆలోచనల్లో ఆరిపోయిన చుట్టని గుర్తొచ్చి వెలిగించుకుంటూ అవస్థపడుతున్నాడు.

ఈ వేళప్పుడు లచ్చిలి కొట్టుమీదలేదంటే ఎక్కడుంటుందీ, ఎలావుంటుందీ, ఏంచేస్తుంటుందీ తనకి తెల్సు.

మరో అయిదునిముషాలకి లచ్చి వొచ్చింది కొట్టుమీదికి.

“నువ్వా బాయ్యా! ఎంచేపయ్యిందొచ్చి? పిల్చేకపోయినావ్” నొచ్చుకుంటూ అంది.

[తరువాయి 16వ పుట]

(8వ పుట నుండి)

పిలవడనీ, ఒకవేళ పిల్చినా తను రాదని తనకీ తెలుసు,

"వచ్చి అరగంటైనాది." కొంచం నిష్టూరంగానే వుందతని కంఠం సారాతో సెంటు వాసన కలిసి ఘాటుగా తగిలింది.

"కూడొండ డాని కెళ్ళా వాయ్యా..."

"ఊహూఁ..."

"ఏ అంకె తీసినావ్?" అడిగింది.

పై వెసెల్‌న్ వత్తాదేమో?"

గురవయ్య పోరువగ్ అన్నాడు!

అడొచ్చాడా?

ఆఁ వొచ్చెల్లాడు......

ఎక్కడికి?

కూడు కింటికి

కూడా... ఎక్కడ తింటాడు? పెళ్లం తగులెట్టుకొని ఎల్లిపోయిందిగా

'ఏహొఁ...వోశేలుకూడేమో'

"అవునవును. లైను కెళ్ళొచ్చాడుగా. ఈసాత్రోజులూ మిలట్రీ వొశేలు కెడతాడు.

నవ్వింది లచ్చిలి. గుడ్డి దీపం వెలుతురులో అందంగా అనిపించింది గంగులుకి. ఆమెనుచూస్తూ చుట్ట వెలిగించుకోవడ లో అగ్గిపుల్ల క్రింద పడింది. వ్రేళ్ళు లేని గంగులు చేతికి ఎంత ప్రయత్నించినా అగ్గిపుల్ల రాలేదు, ఆమెతీసి ఇచ్చి వెలిగించంది వంగున్నప్పుడామెను కౌగిట్లోకి తీసుకోవాలనుకున్నాడు కాని బొత్తిగా పల్లికక్కని తగ్గాడు ఒక్కసారి తనకి తను చూసుకున్నాడు.

వ్రేళ్ళు లేని కాళ్ళను దాచుకుందుకు వేసుకున్న బూట్లు చిట్లినపుడ్లనుండి వచ్చేదుర్వాసన కప్పిపుచ్చుకుం నేందుకు రాసిన సెంటు తనకి హోదాలా అనిపించాయి.

మరోసారి లచ్చిలిని సూటిగా చూసాడు. మౌనంగా లేచి జుట్టు సవరించుకున్నాడు. భావయుక్తంగా సకిలించి లోపలికి నడిచాడు. అతను వెళ్ళిన తర్వాత కొద్ది క్షణాలుపోయాక వెళ్ళింది లచ్చిలి.

దూరాన కుక్కలు అరుస్తున్నాయి. కొట్టుకి పదిగజాలదూరంలో రాములు బ్రాకెట్ చీట్లు రాస్తూ మంచి బిజీగావున్నాడు.

దాదాపు అరగంట గడిచాక గంగులు గుడిశలోంచిఊడిపడ్డాడు ఎవరో ఓ వెన్ సెవెన్ అంటూ అరుస్తూ పోయారు. గబగబా వెళ్ళి ఓ రెండు రూపాయలు రాములు మొహాన్న పారేసి బ్రాకెట్ సీటు వ్రాయించుపోయాడు గంగులు.

చలి విపరీతంగా వుంది. మంచు సన్నంగా కురుస్తున్నది. ఆచలిలో దట్టని, వెలుతురులోముడుచిపెట్టుకుని కూర్చున్న లచ్చిలి మొలనున్న నలిగిన రూపాయి నోటు తీసుకుని రాములు దగ్గర కెళ్ళింది.

'ఇప్పటి కయ్యిందా పని ..' అన్నాడు రాములు అలవాటుగా వెటకారంగా.

'పోయెసరాలుగాయ్!' ఆమె చెప్పిన చీటీ వ్రాసి చేతులో పెట్టి పల్లికక్కయినా బుగ్గమీద గిచ్చాడు రాములు. వాడినెత్తి మీద మొట్టి త్రిప్పుకుంటూ వయ్యారంగా వచ్చేసింది లచ్చిని.

# ప్రకటన

తాడిపత్రి డిస్ట్రిక్టు మునుసబు గారి కోర్టులో

O. S. No 117 of 1971

E. P. No. 83 of 1971

బోగతి చెన్నమ్మ

—వాది

Vs.

1. గంగి రామన్న
2. బోగతి నాగమ్మ

...ప్రతివాదులు

పై నెంబరులో ఒకటవ ప్రతివాదియొక్క షెడ్యూలు దాఖలా భూములను పై కోర్టు వారియెదుట 7—6—1972 వ తేదిన పగలు 11 గంటలనుండి సాయంత్రము 5 గంటల వరకూ యాలం వేయబడును. కొనదలచినవారు యాలములో కొనవచ్చును.

షెడ్యూలు

అనంతపురం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు తాడిపత్రి సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టుకు చేరిన కల్లూరు గ్రామంలోని ఒకటవ ప్రతివాది యొక్క స్వాధీనానుభవంలో యుండే భూముల నెంబరులో వివరము.

| సర్వేనెంబరు | ఎ-సెం | శిస్తు |
|---|---|---|
| 1283 | 4-43 | 4-43 |
| 1137 | 0-81 | 2-75 |
| 1136 | 0-45 | 1-50 |

వై. రామచంద్రా రెడ్డి
వాది తరపు అడ్వొకేటు

రాత్రి పదిగంటలు దాటాయ్. ఇంచుమించుగా సందడి తగ్గింది.

"ఇంకా తెరుచుకుర్చున్నావేం? పరిహాసంగా అంటూ వచ్చాడు సత్యం. జరదాకిళ్ళీ వాసన గుఫ్ మని కొట్టింది.

"ఎక్కణ్ణుం చొత్తన్నావ్?" ఎదురు ప్రశ్నించింది లచ్చిలి.

"సినిమా నుంచి."

"ఏం చినిమా?"

"ఇంగిలీసు పిక్చరు."

"ఏమర్థమై చచ్చినాది?"

"ఎందుకర్థం కాదూ?" నిజానికర్థంకాలేదు సత్యానికి శృంగార ఘట్టాలు జోరుగా వుంటాయని వెళ్ళాడు.

'ఏటి ఇసేసాలు?" వడలు విరచుకుంటూ అడిగింది.

ఏం వున్నాయ్ ... చలిచంపేతున్నాది. పీటమీద కూర్చున్నాడు.

యెదవసలి...

ఏమన్నట్లు లేచి వెళ్ళిందిలచ్చిలి. క్షణం గడిచాక అంతకంటె పెద్ద ఏమన్నట్లు ఆమె వెళ్ళినవైపు వెళ్ళాడు సత్యం.

సప్తమి చంద్రుడు మేఘాల చాటుకి తప్పుకున్నాడు.

మరి కామానినులో అవసరం కనుపించే ఆ సుందర సమయంలో పోలీసు బాపనయ్య భారమైన కళేబరాన్ని జాగ్రత్తగా డొక్కు సైకిలుమీద నుంచి దింపి సమయాసమయాలాలో చించకుండా తలుపుతట్టి లచ్చిలి అన్నాడు. మూడు నిముషాలకు తలుపులు తెరచుకున్నాయి. అలవాటుగా కొంగునున్న రూపాయి విప్పి ఇచ్చింది.

ఒక్కటే...నోరు చప్పరించేడు బాపనయ్య.

బాబ్బాబు... ఈయాల డబ్బుల్లేవు. ప్రాధేయపడింది. బలేదానివే నిన్న ఇవ్వలేదు. ఇవ్వాళ ఇస్తావనుకుంటే ఇదా? నాకు చాలాపనుంది ఓ అర్ధరూపాయ్ పడేయ్ నిష్ఠూరంగా అన్నాడు. ఇంక అతనితో ప్రాధేయపడి ప్రయోజనం లేదని అర్ధరూపాయి తెచ్చి ఇచ్చింది పోతూ ఓ అరడజను అరటి పళ్ళు పీక్కుని మరీ పోయాడు.

సచ్చినోడు. సణుక్కుందిలచ్చిలి

సత్యం వెళ్ళిపోయాడు.

లచ్చిలికొట్టు సర్దేసి మంచం మీద వాలింది సిగరెట్టు ముట్టించి,

అసలే దగ్గు మొదలైంది గత మూడు నెలలనుండి రోజూ ఏదో ఇంజక్షనిస్తున్నాడు కాంపౌండరు సన్యాసిరావు. దగ్గుమటుకు తగ్గటంల్లేదు సరికదా తనదగ్గర రూపాయ గుంజేస్తున్నాడు. దానికితోడు రోగాలతో క్రుళ్ళిన శరీరం రక్తం పాడైంది

గురవయ్య క్షయరోగి ..

గంగులు కుష్ఠురోగి...

సత్యం సర్వరోగి...

వీళ్ళు తననేస్తాలు అయినప్పుడు తనకా అన్ని రోగాలూ వుండక ఏం చేస్తాయి?

సిగరెట్టు పొగ ఉక్కిరి బిక్కిరి చేసిందామెను. ఎముకలు విరిగిపోయినట్లున్నాయ్. శరీరమంతా పచ్చి పుండులా వుంది. పైగా రోగాలబాధ. అర్థంలేని ఆలోచనలు...వీటితో అవస్థపడలేక లేచి ఓ రెండుగ్లాసుల సారా తాగిపడుకున్నది. రెండు నిముషాలకు నిషా ఎక్కింది.

అలా మత్తులో అర్థరాత్రివేళ సోలిపోయింది లచ్చిలి నిద్రలో.

తెల్లగా తెల్లవారింది.

లేవాలని లేకపోయినా లేవక తప్పక లేచింది లచ్చిలి. ఇంతలో కాంపౌండరు సన్యాసిరావొచ్చాడు ఏదో ఇంజక్షను చేసాడు. గుప్పెడు మందు బిళ్ళలిచ్చాడు.

ఆమె ఆరాటం చూసి మందు మారుస్తానన్నాడు. ఏవో కబుర్లు చెప్పి పదెనిమిదిరూపాయలు గుంజుకుపోయాడు.

గళ్ళాపెట్టె చూసుకుంటె మిగిలింది పావలమీద మూడు పైసలు.

యధాప్రకారం తవ్వెడుబియ్యం కూర... ఆరోజు బత్తెం వెళ్ళింది. మళ్ళి రేపటికి మామూలే.

ఈ వెధవ బ్రతుకు అర్థంలేదు. తన శరీరం నల్గురికి ఇచ్చి వాళ్ళు తన రక్తం పిండి ఎముకలు విరగ్గొడితే, తను వాళ్ళ చిల్లు జేబులు వెతికి, అలసి మామూళ్ళు ముట్టచెప్పుకునేసరికి మళ్ళీ బ్రతుకుమీద యధాఝుంజాటన, ఇది అలవాటు పడ్డ బ్రతుకు.

దుకాణం అలంకార భూషణం తన బ్రతుకు ఏనాడో బజారుపడ్డా దుకాణం అనే తెర తనకున్నదన్న సంతృప్తి.

[తరువాయి ౨౨వ పుట]

# గ్రంథాలయోద్యమ వ్యాప్తికి చర్యలు

## మంత్రి దేవానందరావు సూచన

గ్రంథాలయ శాస్త్రంలో ప్రత్యేక శిక్షణ పొందినవారికి నిరుద్యోగ సమస్య లేకుండా చేయడానికే కాక, విజ్ఞానాభివృద్ధికి కూడా అధికసంఖ్యలో గ్రంథాలయాలు ప్రారంభించడం అవసరమని గ్రంథాలయశాఖామంత్రి శ్రీ దేవానందరావు సూచించారు. రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామ ప్రాంతాలలో సంచార గ్రంథాలయాలను నిర్వహించడానికి విస్తృతమైన అవకాశాలున్నాయని శ్రీ దేవానందరావు ఈమధ్య శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్సు" నిర్వహిస్తున్న సర్టిఫికేట్ కోర్సును ప్రారంభిస్తూ అన్నారు.

రాష్ట్రంలో గ్రంథాలయోద్యమాన్ని వ్యాపింపజేయడానికై గ్రంథాలయాల చట్టంలోని కొన్ని నిబంధనలను సవరించడం అవసరమని తమశాఖ ప్రస్తుతం ఈ విషయాన్ని పరిశీలిస్తున్నదని, మంత్రి చెప్పారు.

సంస్థ డైరెక్టర్ శ్రీ ఆర్ ఎన్ శాస్త్రి నివేదిక సమర్పిస్తూ, గ్రంథాలయోద్యమంలో గత 18 సంవత్సరాలుగా తమ సంస్థ చేస్తున్న ప్రశంసనీయమైన కృషిని వివరించారు.

ఒక ఉత్తమస్థాయి గ్రంథాలయాన్ని ఏర్పాటుచేయాలని, తమసంస్థ చిరకాలంగా ప్రయత్నిస్తున్నప్పటికీ, ఆర్థిక సమస్యలవలన అది సఫలీకృతంకాలేదని భవననిర్మాణం మొదలైనవాటికి ప్రభుత్వం తోడ్పడాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

గత 18 సంవత్సరాలలో ఈసంస్థలో దాదాపు 2 వేల మంది గ్రంథాలయ శాస్త్రంలో ప్రాథమికశిక్షణ పొందారు.

క్రిందటి సంవత్సరం ఈ సంస్థలో శిక్షణ పొందినవారికి మంత్రి శ్రీ దేవానందరావు నేడు సర్టిఫికెట్‌లను అందజేశారు.

సమావేశానికి శ్రీ ఎస్.వి నాయక్ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎన్. బి ఈ నాందార్ వందన సమర్పణచేశారు.




(17వ పుట నుండి)

మళ్ళీ సందెవేళయ్యింది ... ఎముకలు విరగడం...సారావాసన అన్నీ మామూలే లచ్చి జీవితంలో.

మూడు గ్రీష్మాలు బరువుగా వెళ్ళిపోయాయ్. నాలుగో గ్రీష్మం తొలిపాదం పెట్టాక కుక్క చావు చచ్చింది లచ్చిలి. మృత్యువును చేరుకొనే ఆ అదృష్టానికి ముందు పదిహేనురోజులు పైగా తిండి— మందు లేక ఆమెపడ్డ యాతన. ఒకవేళ తను నరకానికే వెడుతుందనుకుంటే అది ఇప్పుడే అనుభవించేసింది.

★ ★ ★

ఆ పేటకామె శని...

ఆమె వళ్ళళ్లా రోగాలు...

ఆమె శవం కుక్కలు కూడా ముట్టుకోవు!

ఆబండి మాత్రం ఆమె శవాన్ని తనలో ఇముడ్చుకొని తీసుకెళ్ళింది ఆ జడపదార్థం ఎంతో నయం కదూ!

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు ఇచ్చినయెడల సకాలములో ప్రింట్‌చేసి ఇవ్వబడును
ఉదయా ప్రింటర్స్
ఫోన్: 43173
సుల్తాన్ బజార్, హైదరాబాదు